


# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## కళ్యాణం.. కమనీయం.. శ్రీ సంగమేశ్వరస్వామి కల్యాణ వైభోగం




**సంగం నవంబర్ 23 ప్రభాతవార్త** మంగళవాయిద్యాలు..... వేదమంత్రాల నుండి శ్రీకామాక్షిదేవి సమేత శ్రీ సంగమేశ్వరస్వామి వారి కల్యాణం అంగరంగ వైభంగా నిర్వహించారు. కార్తికమాసం పురస్కరించుకొని స్వామి వారి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కల్యాణం తిలకించారు. అర్చకులు కళ్యాణం యొక్క విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కాకు కుటుంబసభ్యులు వ్యవహారించారు.

## అల్లూరులో శివపార్వతుల కళ్యాణం




**అల్లూరు, నవంబరు 23 ప్రభాతవార్త** అల్లూరు కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో కార్తీక అమావాస్య సందర్భంగా బుధవారం శివపార్వతులకు కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రధాన అర్చకులు నాగార్జునస్వామి శివపార్వతులను విశేష పూలతో అలంకరించి శివపార్వతుల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కనులవిందుగా శివపార్వతుల కళ్యాణం



**కావలి, నవంబరు 23 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) ఆలయంలో కార్తీక మాస సందర్భంగా శివపార్వతుల కళ్యాణం కనులవిందుగా జరిగింది. ప్రత్యేక పూల అలంకారాలతో శివపార్వతుల కళ్యాణ దృశ్యాల్ని భక్తులు దర్శించుకున్నారు. కావలి శివాలయం అనువంశిక అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్, వేద పండితులు శివపార్వతుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. మహిళలు ఎక్కువుగా పాల్గొన్నారు. అందరికి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శివాలయం మహాదేవ పుష్కరణిలో కార్తీక దీపాల హోరు



**కావలి, నవంబరు 23 ప్రభాతవార్త** కార్తీక మాసం చివరి రోజైన బుధవారం రాత్రి కావలి శివాలయం మహాదేవ పుష్కరణిలో శివనామస్మరణ హోరులో భక్తులు కార్తీక దీపాలు వదిలారు. మహాదేవ పుష్కరణి చుట్టూ భక్తులు కిక్కిరిసిపోయారు. పుష్కరణి మధ్యలో వున్న శివమండపంలో శివపార్వతులకు ప్రత్యేక పూజలు చేశారు. విద్యుత్ దేదీప్యమాన అలంకారాలతో మహాదేవ పుష్కరిణి అలరారింది. శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) ఆలయ ప్రాంగణంలో వున్న మహాదేవ పుష్కరణికి ఆలయ అనువంశిక అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్ పంచ హారతులు ఇచ్చారు. ఈ హారతులు దర్శించుకున్న భక్తజనం పులకించింది. నీటితో నిండిన పుష్కరణిలోకి ఎవరు దిగకుండా గట్టి చర్యలు చేపట్టారు. బుధవారం సాయంత్రం నుంచి పడుతున్న వర్షం ఒక్కసారిగా ఆగిపోవడం పుష్కరణిలో కార్తీక దీపాలు వదిలే కార్యక్రమం సజావుగా జరగడంతో శివయ్య మహిమ అంటూ భక్తులు అనుకోవడం చర్చనీయాంశమైంది.



## ఒకే స్థలం కోసం ఇరువురి పోరాటం

**చేజర్ల, నవంబర్23ప్రభాతవార్త:** మండలంలోని బిల్లుపాడులో ఒకే స్థలం కోసం ఇరువురి మధ్య వివాదం జరుగుతోంది. బిల్లుపాడుకు చెందిన లక్ష్మమ్మ, రాజేశ్వరిలు ఆస్థలంకోసం పోటీలు పడుతూ వివాదాలకు దిగుతున్నారు. లక్షమ్మ కుమారులకు గ్రామంలో ఇళ్ళ స్థలాలను కేటాయించారు. రాజేశ్వరికి కూడా ఓ స్థలాన్ని కేటాయించారు. అయితే రాజేశ్వరికి కేటాయించిన స్థలంలో లక్ష్మమ్మ నివాసం ఉంటుందని ఒకరు నివాసం ఉంటున్న స్థలానికి మరొకరికి పట్టా ఎలా ఇస్తారంటూ లక్షమ్మ కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తుండగా తనకు పట్టా ఇచ్చిన స్థలంలో తానే ఉండాలంటూ రాజేశ్వరి వివాదానికి దిగారు. లక్షమ్మ ఈ స్థలంలో తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకొని ఉంది. రాజేశ్వరి వర్గీయులు ఆస్థలంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక రేకుల షెడ్‌ను పీకివేశారు. దీంతో ఇరువురు పోలీసులను ఆశ్రయించారు.

# జిల్లా వ్యాప్తంగా 7 లక్షల మొక్కలు నాటడం పూర్తి

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 23, ప్రభాతవార్త:** కార్తీక వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నెల్లూరు నగర శివారులోని పొదలకూరు మార్గంలో గల నగరవనంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు మొక్కలు నాటారు. తొలుత వేదపండితులు పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో జిల్లా కలెక్టర్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా అధికారులు అందరూ కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటికి జిల్లా వ్యాప్తంగా 7 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ముమ్మరంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 12.10 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటివరకు అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. మిగతా లక్ష్యాన్ని కూడా అధికారులందరూ సమన్వయంతో కృషి చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మానాథ్, మునిసిపల్ కమిషనర్ డి.హరిత, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, సహాయ కలెక్టర్ విద్యాధరి, డిఆర్‌వో వెంకటనారాయణమ్మ, డిఎఫ్‌వోలు చంద్రశేఖర్, శ్రీనివాసులు పలువురు జిల్లా అధికారులు, ఆర్డీవోలు పాల్గొన్నారు.





# కరుడుగట్టిన ఐదుగురు హంతకులు అరెస్ట్

**కావలి, నవంబరు 23 ప్రభాతవార్త** హత్యాయత్నం, దోపిడీయత్నం, దొంగతనాలకు పాల్పడుతున్న ఐదు మంది కరుడుగట్టిన హంతకుల్ని అల్లూరు ఎస్ఐ బృందం చాకచక్యంగా పట్టుకుంది. దీంతో రెండు హత్యలు, ఒక కిడ్నాప్, ఒక హౌస్ సెటిల్‌మెంట్‌కు పోలీసులు అడ్డుకట్టవేసి సంచలనం సృష్టించారు. కావలి రూరల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నెల్లూరు అడిషినల్ ఎస్పీ డి.హిమవతి వివరాలు వెల్లడించారు. అల్లూరు మండలం అల్లూరుపేటకు చెందిన పర్యాని కార్తీక్, ఆర్‌డిఆర్ కాలనీకి చెందిన యనమల మోహన్‌కృష్ణ, కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం ఎంప్లాయిస్ కాలనీకి చెందిన శానంపూడి మహేష్, నెల్లూరు బాలాజీనగర్‌కు చెందిన తువ్వర వంశీకృష్ణ, అల్లూరు కోనేరు సెంటర్‌కు చెందిన కంది శివప్రసాద్‌లను మీడియా ముందు ప్రవేశపెట్టి అడిషినల్ ఎస్పీ హిమవతి మాట్లాడారు. మంగళవారం రాత్రి అల్లూరు సింగపేట వద్ద ఈ ఐదు మంది వెళ్తున్న కారును పోలీసులు చుట్టుముట్టి పట్టుకున్నారని తెలిపారు.



పట్టుబడిన కారులో రెండు ల్యాప్‌టాప్‌లు, రెండు కత్తులు, 35 సెల్‌ఫోన్లు, 26 మద్యం బాటిల్స్, 47 చేతి గ్లౌజులు, ఐరన్‌రాడ్‌తో పాటు కారును సీజ్ చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన హంతకులలో ఒకరైన పర్యాని కార్తీక్ అల్లూరు పోలీస్ స్టేషన్‌లో రాబరి కేసు, మరో రెండు దొంగతనం కేసుల్లో ముద్దాయి అని తెలిపారు. యనమల మోహన్‌కృష్ణ పాత నేరస్తుడు అని తెలిపారు. గత నెల 14వ తేది అల్లూరు గ్రామం ఆర్‌డిఆర్ కాలనీలోని ఒక ఇంటిలో రెండు ల్యాప్‌టాప్‌లు చోరీ చేశారన్నారు. బుచ్చి మండలం రామచంద్రాపురం గ్రామంలోని ఓ ఇంటిలో దొంగతనం చేశారన్నారు.

నెల్లూరు నగరం నవాబుపేట ఏరియాలో కిడ్నాప్‌కు ఐదు లక్షలు ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. సంగం గ్రామ పరిధిలోని ఓ వ్యక్తిని హత్య చేసేందుకు కాంట్రాక్ట్ కింద ఐదు లక్షలు ఒప్పుకున్నారన్నారు. నెల్లూరు నగరంలో ఒక వ్యక్తి నివాసంలో 30 లక్షల రూపాయలు విలువ చేసే పత్రాలు వేరొక వ్యక్తికి అప్పగించేందుకు కిరాయి కుదుర్చుకున్నారన్నారు. అలాగే కోవూరులో ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తిని హత్య చేసేందుకు పథకం రూపొందించి రెక్కీ కూడా నిర్వహించారన్నారు. అంతేకాకుండా శానంపూడి మహేష్, కలువాయి గ్రామానికి చెందిన కండే ప్రసాద్, వారి స్నేహితులు నాగరాజు, పవన్, మదన్ అందరు కలిసి ఈ ఏడాది ఆగస్టు 13వ తేది కలువాయి గ్రామ ఎంట్రన్స్‌లోని మామిడి తోటలో వున్న వ్యక్తిని కళ్లకు, నోటికి టవల్ కట్టి కాళ్ళు, చేతులతో కొట్టి అతని మెడలో వున్న రెండు బంగారు దండలు, చేతులకు వున్న మూడు ఉంగరాలు, ఒక బ్రాస్‌లైట్, బీరువాలో వున్న 70 వేలు నగదు దోచుకొని పోయారన్నారు. వారిలో మహేష్ పట్టుబడగా మిగిలిన వారు పరారులో వున్నారన్నారు. ఈ ఐదు మందిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కావలి డిఎస్పీ వెంకట రమణ, రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్, అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు.

## 6 మంది ఉపాధ్యాయులు మెడికల్ లీవ్

### పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నివేదికను వెంటనే అందజేయాలి




**కోవూరు, నవంబరు23 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఈ పాఠశాలలో ఉన్న ప్రధానోపాధ్యాయులు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మెడికల్ లీవ్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలకు నాడు-నేడు పథకం కింద అదనపు తరగతులు ఎంపికయ్యాయి. అయితే ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడుగా బాధ్యతలు స్వీకరించేందుకు సీనియర్ ఉపాధ్యాయులు ఎవరూ ముందుకు రాకపోవడమే కాకుండా ఉన్న 13 మంది ఉపాధ్యాయుల్లో 6 మంది ఉపాధ్యాయులు మెడికల్ లీవ్ పెట్టి సెలవులోకి వెళ్లారు. దీంతో ఈ పాఠశాలలో ఈ పనుల్లో స్తబ్దత నెలకొంది. దీనికి తోడు ఈ పాఠశాలలో 300 మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 6 మంది ఉపాధ్యాయులు మెడికల్‌లీవ్‌పై వెళ్లడంతో విద్యార్థులకు ఆశించిన మేర బోధన అందిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో మంగళవారం ఈ పాఠశాలకు ఆకస్మిక తనిఖీకి వచ్చిన జిల్లా ఇన్‌చార్జి విద్యాశాఖ అధికారి సుబ్బారావు ఉపాధ్యాయుల హాజరు పట్టీని పరిశీలించగా 6 మంది ఉపాధ్యాయులు మెడికల్ లీవ్‌పెట్టి వెళ్లడం గమనించారు. ఈ విషయమై ఆయన ఆరా తీయగా ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు స్వీకరించడం ఇష్టం లేకనే వీరంతా సెలవులోకి వెళ్లడం ఆయన గమనించారు. ఉపాధ్యాయులు సెలవులు వాడుకోవాలి కానీ విద్యార్థుల భవిష్యత్తు కూడా చూడాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మెడికల్ లీవ్‌లో వెళ్లిన ఉపాధ్యాయులపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నివేదికను వెంటనే అందజేయాలని ఎంఈవో రహీమ్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఈ పాఠశాల పాటూరు , కోవూరుకు వెళ్లకుండా తల్లిదండ్రులమైన తాము అడ్డుకుని ఇక్కడే ఉండేలా చర్యలు చేపడితే ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సెలవులోకి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

## నాకా బంద్‌తో అసాంఘిక కార్యక్రమాలకు చెక్



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 23, ప్రభాతవార్త:** ఎస్పీ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వాహనాలు తనిఖీ చేసి అసాంఘిక, నేరపూరిత కార్యక్రమాలు, అక్రమ రవాణా జరగకుండా అడ్డుకునేందుకు నాకా బంద్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాస్ డ్రైవింగ్ వంటివి నిర్మూలించడానికి ప్రత్యేకంగా నాకా బంద్ చేపట్టారు. అన్ని కూడళ్లు, హైవేల ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేశారు. ఈ పోలీసు కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ లైసెన్స్ లేని, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించరాదని, ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవ్ చేరాదని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజబుల్ పోలీసింగ్ ముమ్మరం చేయాలని తెలిపారు. అతి వేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డిఫెక్టివ్ నెంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు ఈ చలానా ద్వారా జరిమానాలు విధించాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై రాంగ్ రూట్‌లలో వెళ్లవద్దు.. గమ్యాలకు క్షేమంగా చేరాలని, ఇతరులకు, తమకు ప్రాణ నష్టం జరగకుండా తమ ప్రాణాలు రక్షించుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఈ చలానాలను చెల్లించడానికి కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

# శిథిలాల తొలగింపునకు నూతన ట్రాక్టర్లు

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 23, ప్రభాతవార్త:** జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలకు అనుగుణంగా భవన నిర్మాణంలో మిగులు సామగ్రిల శిథిలాలను తరలించేందుకు నూతన వాహనాలను కేటాయించి, నగరవ్యాప్తంగా మరింత మెరుగైన పారిశుధ్య సేవలను అందించనున్నామని నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ హితానికై నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాంలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థకు మంజూరైన ప్రోత్సాహక మొత్తం రూ. 76 లక్షలతో కొనుగోలు చేసిన 8 ట్రాక్టర్లను కార్యాలయం ప్రాంగణంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భవనాల నిర్మాణంలో మిగులు నిర్మాణ సామగ్రి, పాత నిర్మాణాల కూల్చివేత అనంతరం మిగిలే శిథిలాలను నూతన వాహనాల సాయంతో త్వరితగతిన తొలగించగలమని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ సూచించిన పారిశుధ్య నిర్వహణ ప్రమాణాలను ప్రజలంతా ఆచరించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మేయర్ ఆకాంక్షించారు. అనంతరం కమిషనర్ డి.హరిత మాట్లాడుతూ నూతన ట్రాక్టర్ల వినియోగంతో కన్‌స్ట్రక్షన్ అండ్ డెమోలిష్ వేస్ట్ మెటీరియల్ తరలింపుతో పాటుగా డ్రైను కాలువల సిల్టు పూడికతీతను కూడా సులభంగా తరలించవచ్చన్నారు. ప్రజలంతా తడి, పొడి చెత్తలను విడివిడిగా అందించి రీసైక్లింగ్ ప్రక్రియకు సహకరించాలని కమిషనర్ విన్నవించారు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మొబీనా, కార్పొరేటర్లు మొయిళ్ల గౌరి, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, విజయభాస్కర్‌రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, చేజర్ల మహేష్, సత్తార్‌బాషా, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంపత్‌కుమార్, సంజయ్, చంద్రయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా కార్తీక అమావాస్య పూజలు



చేజర్ల,నవంబర్23ప్రభాతవార్త:మండలంలోని శివాలయాల్లో బుధవారం కార్తీకమాసానికి చివ రిరోజు కావడంతో పూజలు నిర్వహించారు. మ హిళలు ఉదయాన్నే నదీ స్నానమాచరించి దీ పాలు వెలిగించారు. శివాలయాలో ్ల అభిషేకాలు, పూజలు నిర్వహించి ఉపవాస దీక్షలు విరమిం చారు. ఆకాశదీపాలను కిందకు దించారు. మరి కొన్ని చోట్ల గురువారం ఉదయం పెన్నానది లో ను, చెరువుల్లోను కార్తీకదీపాలను వదలనున్నా రు. కార్ీ్తకమాసం శివునికి ప్రీతిపాత్రమైనది కావడంతో మహిళలు పెద్ద ఎత్తున దీపాలు వెలిగించి నియమనిష్టలతో నెలరోజులపాటు పూజలు చేసి వనభోజనాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని కోటి తీర్థంలోని కోటేశ్వరాలయం, కాకివాయి హంసరామాస్వామి, టికెపాడులోని నాగేశ్వరాలయం, చేజర్లలోని శివాలయం, ఆదూరుపల్లి సమీపంలోని రామలింగేశ్వరాలయం, గ్రామాల్లోని రామాలయాల్లోను దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు.

## సత్యసాయి ఆలయంలో బాబా 97వ జయంతి వేడుకలు

**కావలి,నవంబరు 23 ప్రభాతవార్త** కావలి పట్టణం సర్వబట్లవారివీధిలో శ్రీ సత్యసాయిబాబా ఆలయంలో శ్రీ సత్యసేవాసమితి ఆధ్వర్యంలో బాబా 97వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం పంచామృతాభిషేకాలు, వివిధ రకాల పూల అలంకరణ, ఉయ్యాల ఉత్సవం, విష్ణు సహస్రనామ పారాయణాలు జరిగాయి. 97 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. బాబా మందిరంలో 300 మందికి అన్నదానం, కావలి ఏరియా వైద్యశాలలో 250 మందికి భోజన సదుపాయం కల్పించారు. సత్యసాయిబాబా మందిరం కన్వీనర్ కొత్తూరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కర్నాటి వెంకట సుబ్బారావు, ట్రజరర్ కర్నాటి శివ, పేర్ల సుబ్బారావు, యిలింద్ర వినోబా, యం.గోపాల్‌లు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. విశేష కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సత్యసాయిబాబాకు పూజలు నిర్వహించారు.

## నేడు చిన్నలాటిరిపి సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం

**గుడ్లూరు, నవంబరు 23, ప్రభాతవార్త** గుడ్లూరు మండలంలోని చిన్నలాటిరిప గ్రామ సచివాలయం పరిధిలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వైసీపీ అధికార ప్రతినిధి బిల్లా రమణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వైసీపీ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు





**ఉలవపాడు, నవంబరు 23, ప్రభాతవార్త** మండలంలోని భీమవరం గ్రామ సచివాలయం-1 పరిధిలో బుధవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాలో ్గన్నారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందనివారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అంతర్గత రోడ్లు, డ్రైనేజీ కాలువల గురించి ఎమ్మెల్యే దృష్టికితీసుకురాగా 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా అంతర్గత రోడ్లు, సైడు కాలువలు త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామ సర్పంచ్, ఎంపీటీసీకి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో మహిళలు ఆర్థికంగా బలపడాలి



**ఉలవపాడు, నవంబరు 23, ప్రభాతవార్త** ఉలవపాడులోని వెలుగు కార్యాలయం నందు మండల మహిళా సమాఖ్య కార్యనిర్వహణ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొని పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు సంవత్సరాలు పూర్తి అయిన వీఓఏలను మార్చడానికి మీరు సమిష్టిగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం అమలు చేయుచున్న సంక్షేమ పథకాలు ద్వారా స్వయం ఉపాధి కల్పించుకోవాలని, ఆర్థికంగా బలపడాలని మహిళలకు చెప్పారు. అన్ని అర్హతలు కలిగిన మంచి వ్యక్తులను వీఓఏలుగా నియమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీఎం, సీసీలు, సమాఖ్య అధ్యక్షులు, గ్రూపు లీడర్లు, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ముందుండాలి

**పొదలకూరు నవంబర్ 23 ప్రభాతవార్త** పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శైవక్షేత్రంలో కార్తికమాసం చిట్టచివరి రోజును నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య ప్రముఖ నాయకులు కొండాలక్ష్మీనారాయణ (కాశీ) బిందుప్రియ,స్థానిక రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకంగా అభిషేకాలు,పూజలు నిర్వహించారు. పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖ నాయకులు అమర్తలూరు చెంచయ్య,పొట్టి సుధాకర్ నేతృత్వంలో జిల్లా ఆర్యవైశ్య నాయకులు ఈ అభిషేకంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మీనారాయణ మాట్లాడుతు దశాబ్దాల చరిత్ర కల్గిన శైవక్షేత్రంలో కార్తిక మాసంలో శివునికి అభిషేకం నిర్వహించుకునే భాగ్యం తనకు కలగడం మహాభాగ్యమని అన్నారు. పొదలకూరు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖ నాయకుడు పొట్టి సుధాకర్ మాట్లాడుతు ఆర్యవైశ్యుల ఆద్వర్యంలో ఏ ఆద్యాత్మిక కార్యక్రమం అయినా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామని ఆర్యవైశ్యులందరిని కలుపుకొని ముందుకు వెళతామని ఇందుకు రాజకీయాలకు,మతాలకు అతీతంగా వైశ్యులు కార్యక్రమాలలో పాల్గోనాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు.ఈకార్యక్రమంలో పిన్నెల ప్రభాకర్, రవి,అమర్తలూరు చందు, కోటా మల్లికార్జున్, ఆకులూరు నారాయణ, తదితరులు పాల్గోన్నారు.



# మానవత్వం చాటుకున్న సచివాలయం ఎంప్లాయీస్, వాలంటీర్స్

**అనుమసముద్రంపేట,నవంబర్23ప్రభాతవార్త:** మండలంలోని పెద్దబ్బీపురం గ్రామానికి చెందిన పల్ల చేతన్ అనే 4సంవత్సరాల బాబు బ్లడ్ క్యాన్సర్‌తో చెన్నైలోని హాస్పిటల్లో వైద్యం తీసుకుంటున్నాడు. ట్రీట్‌మెంట్‌కు 15లక్షల రూపాయల వుతందని హాస్పిటల్ వారు తెలిపారు. దాంతో స్పందించిన సచివాలయ సిబ్బంది , ఆలంటీర్స్ కలిసి తమవంతుగా 58వేల రూపాయలను వసూలు చేసి కలెక్టర్, డిపిఒల చేతులమీదుగా బాధితుడు పల్ల చేతన్ తండ్రి పల్ల కేశవులుకు అందజేశారు. వైద్యం కోసం సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సచివాలయ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్‌వలి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రామనారాయణ, మనోహర్, అహ్మద్ పాల్గొన్నారు.



# గ్రంథాలయానికి బీరువా వితరణ

నెల్లూరు టౌన్, నవంబరు 23, ప్రభాతవార్త: ప్యూర్ స్మైల్ చారిటీస్ వ్యవస్థాపక నిర్వాహక చైర్‌పర్సన్ షేక్ పర్వీన్ గ్రంథాలయానికి ఇనుప బీరువా విరాళంగా అందజేశారు. నెల్లూరు నగరం మూలాపేట (బారాకాసు) లోని జస్టిస్ అన్సారీ స్మారక గ్రంథాలయంలో విలువైన పుస్తకాలు భద్రపరిచేందుకు బీరువా లేదని తెలుసుకున్న పర్వీన్ సుమారు పదివేల రూపాయల విలువ చేసే ఇనుప బీరువాను బుధవారం సాయంత్రం ఆమె గ్రంథాలయ ఇన్‌చార్జ్ చంద్రగిరి ఈశ్వరమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని, పేదలకు ఆలయాలలాంటివని పేర్కొన్నారు. గ్రంథాలయాల్లో పురాతన గ్రంథాలతో పాటు వివిధ రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. గ్రంథాలు, పుస్తకాలు చదవడం వలన విజ్ఞానం పెరుగుతుందన్నారు. గ్రంథాలయాలు, నిశ్శబ్ద వాతావరణం ఉంటుందని చెప్పారు. విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త షేక్ హుమయూన్, బహుజన ప్రజా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయ విద్య పట్టభద్రులు ఇర్ల వెంకటరమణయ్య, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీరువా దాత చిన్నారులకు, ఈ కార్యక్రమానికి హాజరైన వారికికేకులు,బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు.











మూడు రోజులుగా జిల్లావ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నెల్లూరు నగరంలో బుధవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు కురిసిన వర్షానికి నగరవాసులు తీవ్ర అవస్థలు పడ్డారు.

ఫోటోలు: నందా మాల్యాద్రి













## వైభవంగా కార్తీకమాస ముగింపు పూజలు





## బోగోలులో సత్యసాయిబాబా జయంతి



**బిట్రగుంట, నవంబరు 23 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలు రాజా వీధిలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో బుధవారం 97వ సత్యసాయి బాబా జయంతోత్సవాల్ని ఘనంగా నిర్వహించారు. బాబా మందిరంలో శ్రీ షిర్డీ సాయిబాబా చిత్రపటంతో పాటు శ్రీ సత్యసాయిబాబా పటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయి సేవకుల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఉపాధీహామి సిబ్బందితో సమీక్ష



**ఉదయగిరి నవంబర్ 23 ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని ఉపాధీ హామిపథకంలో పనిచేసే ఫీల్డ్ అసిసె ంట్లు,సిబ్బందితో ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతు మండలంలో త్వరితగతిన పనిదినాలను పూర్తి చేసి కూలీల సంఖ్య పెంచాలని సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా వర్షాలు పడుతున్న కారణంగా ఉపాధీహామి పనిదినాలను సమన్వయ పర చకుంటు తగిన జాగ్రత్తలు తీసుకొని కూలీల సంఖ్య పెంచుకోవాలని అన్నారు.కొట్టాలపల్లి సొసైటీ చైర్మన్ మూలే వినయ్‌రెడ్డి,ఇసి శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శి అమర్‌నాద్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## గ్రామస్తుల సహకారంతో ముళ్ళ పొదలు తొలగింపు



**బిట్రగుంట, నవంబరు 23 ప్రభాతవార్త** విశ్వనాదరావుపేట మేజర్ పంచాయతీలోని కొత్తూరు గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపుల దట్టంగా ఏర్పడ్డ ముళ్ల పొదలను గ్రామస్తులు పార్టీలకతీతంగా చందాలు వేసుకొని బుధవారం జెసిబి ద్వారా తొలగించారు. మేజర్ పంచాయతీలో ఈ గ్రామం వున్నప్పటికీ రోడ్డుకు ఇరువైపుల దట్టంగా ముళ్ళ పొదలు ఏర్పడి విషక్రిములు సంచారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని తొలగించేందుకు గ్రామస్తులు కలిసికట్టుగా చందాలు వేసుకొని తొలగించి ఆదర్శంగా నిలిచారు.

## మండలంలో మొదలైన వర్షం

**బిట్రగుంట, నవంబరు 23 ప్రభాతవార్త** బోగోలు మండలంలో గత రెండు రోజుల నుంచి తీవ్ర చలిగాలులతో గజగజ వణికిన ప్రజలకు అల్పపీడన ప్రభావం వల్ల బుధవారం మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత మూడు రోజుల నుంచి పరిస్థితి ఈ విధంగా వుంటే వృద్దులు, వ్యాధిగ్రస్తులు చలికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. అయితే వాతావరణ శాఖ అల్పపీడన ద్రోణి వల్ల మరో రెండు రోజుల పాటు చెదురుమొదురుగా వర్షాలు పడతాయని ప్రజలంతా అప్రమత్తంగా వుండాలని హెచ్చరిస్తున్నారు.

## వినూత్న బోధనపై దృష్టి సారించాలి



**కోవూరు, నవంబరు23 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 3,4,5 తరగతులు భోధించే ఉపాధ్యాయులకు టీచింగ్ ఎట్ ది రైట్ లెవల్ అనే కార్యక్రమంలో భాగంగా పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని ఎంఈవో రహీమ్ తెలి పారు.ఈసందర్భంగా ఆయన మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో మాట్లాడుతూ కోవిడ్ సమయంలో విద్యాప్రమాణాలు కోల్పోయిన విద్యార్థులకు ఎన్‌సీఆర్‌టీ ప్రథమ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. 3,4,5 తరగతుల విద్యార్థులకు వినూత్నంగా బోధించేందుకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు ఉన్నారు.

## పనుల్లో నిర్దేశించిన ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, నవంబరు23 ప్రభాతవార్త :** కోవూరులోని నందల గుంట గిరిజన కాలనీల్లో నాడు-నేడు పథకం కింద ఎంపికైన ప్రాథమిక పాఠశాల భవనాన్ని బుధవారం ఎంపీడీవో శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో చేపట్టే పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అన్నారు. అదేవిధంగా చేపట్టే ఈ పనులు యుద్ధప్రాతిపదికన సకాలంలో పూర్తిచేసేలా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాకమిటీలు తగుచొరవ తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు ఉన్నారు.

## వైభవంగా కార్తీక అమావాస్య పూజలు



కోవూరు, నవంబరు23 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీపార్కు సెఉంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో బుధవారం కార్తీక అమావాస్య పర్వదినం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో రుద్రాభిషేక పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులు కార్తీక అమావాస్య పర్వదినం సందర్భంగా కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్త మండలి సభ్యులు ఏ. హనుమారెడ్డి, పి. మోహన్, రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ స్వామి, సుబ్బారావు స్వామి, మురళీస్వామి, తదితరులు ఉన్నారు.

## వైద్యానికి అగచాట్లు




**వరికుంటపాడు,నవంబర్23,ప్రభాతవార్తః** ప్రభుత్వం ఎంతో ఉన్నతలక్ష్యంతో ప్రతి సచివాలయానికి ఒక ఎ.ఎన్.ఎం పోస్టును ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంతాలలో సామాన్యులకు మెరుగైనవైద్యం అందించాలని సదుద్దేశ్యంతో ముందుకు సాగుతుంటే అందుకు భిన్నంగా మండలంలో పనిచేసే వైద్యసిబ్బంది వచ్చామా వెళ్ళామా అంటు మద్యాహ్నం వంటి గంటదాటితే సచివాలయానికి తమకు ఎలాంటి సంబందంలేని విధంగా విధులకు డుమ్మాకొడుతు పబ్బంగడుపుకుంటున్నారు.వ్యాధులకుసరైన మందులు అందించేందుకుకూడా అలాగే చంటి బిడ్డలకు వాక్సిన్‌వేయాలన్నా వారు దొరక్కపోవడం బాదాకరం అడిగిన వారికి నిర్లక్ష్యమైన సమాదానంను తెలుపుతు మీకు ఇష్టమైనచోట చెప్పుకోండంటు స్తానికులకపై మండిపడుతున్నారు.బాక్సులు మోయడమే ఆశాల కర్తవ్యమా... కేంద్రప్రభుత్వ అనుసందానంతో గ్రామాలలో ప్రజారోగ్య కార్యక్రమాలలో సమాజ బాగస్వామ్యానికి కృషిచేయాల్సిన ఆశా కార్యకర్తలు నేడు హెల్త్ సూపర్‌వైజర్లు,ఎ.ఎన్.ఎంలవద్ద వాక్సినేషన్ భాక్సులు మోసే వారిగా మిగిలిపోతున్నారు.గ్రామాలలోని ప్రజల ఆరోగ్యంతో తమకు ఎలాంటి సంబందంలేనట్లు వ్యవహరిస్తూ ఏరకమైన సర్వేలు వచ్చినా నామమాత్రంగానే తమ ఇళ్ళవద్దనే పూర్తి చేస్తుండడం వారి పనితీరును ఎండకడుతుంది చిన్న,చిన్నవ్యాధులకు కూడా మందులు అందించలేని దయనీయ పరిస్తితుల్లో ఆశాలు కాలం వెళ్ళబుచ్చుకుంటున్నారు.గతంలో మండలంలో సిబ్బందికొరతవున్న ఏవ్యక్తికి ఇబ్బంది కలగకుండ పనిచేస్తుండేవారు.కాని నేడు సిబ్బంది సంఖ్య పెరిగిన వైద్యంమాత్రం అందక పోవడం విశేషం.వరికుంటపాడు మండలం జిల్లాకు చిట్టచివర కావడం ఏవున్నతాదికారి ఇటువైపు తొంగి చూడదన్న నేపద్యంతో మండలంలో పనిచేసే వైద్యసిబ్బంది విధులకు డుమ్మాకొడుతు ఏవోకుంటిసాకులు చెపుతు మండల స్తాయి అధికారులనుసైతం ప్రక్కదోవ పట్టిస్తున్నారు.వరికుంటపాడులో వున్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలోసైతం ఏ సిబ్బంది ఏరోజు విధులకు ఆహాజరౌతారో తెలియని పరిస్తితి నెలకొంది.కాబట్టి జిల్లా ఆధికారులు స్పందించి గ్రామీణ ప్రజలకు మెరుగైనవైద్యం అందేల చూడాలని మండలప్రజలు కోరుచున్నారు.

## 25న మండల సర్వసభ్యసమావేశం

**వరికుంటపాడు,నవంబర్23,ప్రభాతవార్తః**వరికుంటపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 25వతేదీన ఎం.పి.పి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ అద్యక్షతన నిర్వహించనున్నట్లు ఎం.పి.డి.ఒ విజయ భాస్కర్‌రావు తెలిపాడు.ఈసమావేశంలో అన్ని శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోవు పనులు సమీక్షించడం జరుగుతుందన్నారు.కావున మండలంలోని జట్.పి.టి.సి సభ్యులు,ఎం.పి.టి.సి సభ్యులు,సర్పంచ్‌లు అన్నిశాఖల అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

## కార్తీకమాసం చివరిరోజు పోటెత్తిన భక్తులు



**జలదంకి,నవంబర్23,ప్రభాతవార్తః**హరి,హరులకు ఎంతో ప్రీతికరమైన కీర్తీకమాసం చివరిరోజైన బుధవారం జలదంకి జానకిరామలింగేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.మాసం ప్రారంభమైనప్పటినుంచి ప్రతిరోజు విశేషపూజలు దీపారాధనలు వంటివి చేసి భక్తిభావాన్ని చాటుకున్న మహిళలు చివరిరోజు మరింత నియమ నిష్టలతో స్వామివారికి పూజలు చేశారు.శవనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రో గింది. ఆలయ పూజారి సతీష్‌శర్మ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరింప జేసి అభిషేకాలుచేసి తీర్దప్రసాదాలు అందజేశారు.ఈసందర్బంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగు ఏర్పాట్లుచేశారు.

## పని కల్పించేందుకు పనులను గుర్తించండి



**జలదంకి,నవంబర్23,ప్రభాతవార్తః** గ్రామలలో అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించేందుకు పనులు గుర్తించి సకాలంలో అంచనాలు సిద్దంచేసి ఎప్పటి కప్పుడు మెరుగైన సేవలు అందించాలని ఎం.పి.డి.ఒ శ్రీధర్ అన్నారు.బుధవారం స్తానిక ఎం.పి.డి.ఒ కార్యాలయ సామావేశపు హాలులో మహాత్మాగాంధి జాతీయ ఉపాదిహామి పదక ఎఫ్.ఎలు,టి.ఎలతో సమావేశం నిర్వహించారు.పైఅధికారులు సూచనలు పాటించి విధులలో అలసత్వం వహించకుండా తగు విధంగా మసలుకోవాలని సూచించారు.కావున అందరు పనుల గుర్తింపులో తలమునకలవ్వాలని ఆదేశించారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, నవంబరు23 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో బుధవారం కార్తీక అమావాస్య పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్త మండలి సభ్యులు ఏ. హనుమారెడ్డి, పి. మోహన్, రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ స్వామి, సుబ్బారావు స్వామి, మురళీస్వామి, తదితరులు ఉన్నారు.

## చలితో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



**నెల్లూరు నవంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** ప్రభుత్వ హాస్టళ్ళలో ఇప్పటి వరకు విద్యార్థులకు దుప్పట్లును పంపిణీ చేయకపోవడంతో వర్షాలతో వారు చలికి వణికిపోతూ తీవ్ర అనారోగ్యాలకు గురి అవుతున్నారని తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్.అమృల్లా పేర్కొన్నారు. మంగళవారం రాత్రి నగరంలోని సుబేదారుపేట ఎస్సీ బాలుర వసతి గృహంలో టీఎన్ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టల్ పోరుబాట బృందం పర్యటించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అమృల్లా మాట్లాడుతూ ప్రస్తుతం నగరంలో సుబేదారుపేటలో హాస్టల్‌లోని విద్యార్థులు వినియోగిస్తున్న దుప్పట్లు గతంలో టీడీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, సినీనటుడు బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని అందించినవేనన్నారు.

సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థుల పట్ల వైసీపీ నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. విద్యా సంవత్సరం ముగుస్తున్నా దుప్పట్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. నిత్యం పెరిగే ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశాడు. చార్జీలను పెంచకపోవడంతో వారికి సరైన ఆహారం తినలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టళ్ళలో దుప్పట్లు, ట్రంకుపెట్టెలు, యూనిఫారంలను ప్రభుత్వం వెంటనే అందిచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వసీం, రమేష్‌రెడ్డి, నరేంద్ర, నౌషాద్, వెంకయ్య, ప్రసాద్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.డి జి సర్వే త్వరితగతిన పూర్తి చేయండి



**బుచ్చి నవంబర్ 23 ప్రభావార్త** మండలంలో ఎస్‌డిజి సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఒ నంసింహరావు,ఇఒపిఆర్‌డి పెంచలశ్యామ్ సూచించారు. ఎంపిడిఒ కార్యాలయంలో సెక్రటరీలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ సర్వే లో ప్రతి కుటుంబంకి సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని చెప్పారు.మండలంలో ఇప్పటికి 80 శాతం పూర్తి అయిందని మిగిలిన 20 శాతం పూర్తి చేయాలనిప సూచించారు.జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా ప్రతి పంచాయితీలో పారిశుద్యం పనులు చేయాలని సూచించారు. ఓవర్ హెడ్‌ట్యాంకులు క్లీనింగ్ చేయాలని చెప్పారు. అన్ని గ్రామ పంచాయితీలలో పాగింగ్ చేయాలని చెప్పారు. జగనన్న కాలనీలలో ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో మండలంలోని పంచాయితీ సెక్రటరీలందరు పాల్గోన్నారు.

## పేద మహిళ జీవనోపాధికి కుట్టుమిషన్ అందజేసిన ఎఎస్ఐ పరమేశ్వరి




**కావలి రూరల్, నవంబరు 23 ప్రభాతవార్త** సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో బుధవారం నెల్లూరు దిశ పోలీస్ స్టేషన్‌లో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న మార్టూరి పరమేశ్వరి, ఆమె భర్త మోహన్ దాతృత్వంతో కావలి పట్టణ తుఫాన్‌నగర్‌కు చెందిన పేద మహిళ మాధవికి కుట్టు మిషన్ అందజేశారు. కావలి పట్టణానికి చెందిన కీర్తిశేషులు మార్టూరి మాలకొండయ్య, సరోజనమ్మల జ్ఞాపకార్థం ఎఎస్ఐ మార్టూరి పరమేశ్వరి కుట్టు మిషన్‌ను వితరణ చేశారు. కావలి రూరల్ పోలీస్ కానిస్టేబుల్ జె.అయోధ్యకుమార్, జాగో స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఎస్.కె.జమీర్‌ల చేతుల మీదుగా కుట్టు మిషన్‌ను పేద మహిళకు అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ దాత ఎఎస్ఐ యం.పరమేశ్వరి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పేద మహిళకు కుట్టు మిషన్ అందజేసి జీవనోపాధి కల్పించడం అభినందనీయమన్నారు. దాత తల్లిదండ్రుల ఆత్మకు శాంతిచేకూరాలని తెలిపారు. కుట్టుమిషన్ తీసుకున్న పేద మహిళ మాధవి మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా ఉచిత కుట్టు శిక్షణ ఇవ్వడమే కాకుండా మాలాంటి పేద వారికి కుట్టుమిషన్ అందజేసిన దాత పరమేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సత్యసాయి 97వ జయంతి వేడుకలు



**నెల్లూరు టౌన్, నవంబరు 23, ప్రభాత వార్త:** ప్రపంచ మానవాళిని శాంతి, ప్రే మ, భక్తి మార్గాలలో నడిపించిన భగవాన్ సత్యసాయి ప్రపంచానికై దైవాంశ సంభూ తుడని రైల్వే డిఎస్పీ పి.మల్లికార్జునరావు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నెల్లూరులోని శ్రీ రేబాల లక్ష్మీ నరసాంరెడ్డి స్మారక భవనం (టౌన్‌హాలు) నందు పుట్టపర్తి సత్యసాయి 97వ జయం తి ఘనంగా జరిగింది.

ముందుగా బాబా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా స్మరించుకున్నారు. అనంతరం ప్రముఖులకు సత్యసాయి సేవా పుర స్కారాలు అందజేశారు. తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్ (సమాజ సేవకులు), ఐ. శ్రీనివాసరావు (సమాజ సేవకులు), జె.ప్రణవానంద (ఆయుర్వేద వైద్యులు), మోహన్ జనార్ధన్ (ఉపాధ్యాయులు), డాక్టర్ కె.చక్రవర్తి ( మనం ఫౌండేషన్), ఎస్.వరలక్ష్మీ (రిటైర్డ్ లెక్చరర్), చలపతిస్వామి (అర్చకులు), అసూరి రాఘవాచార్యులు (వాస్తు పండితులు), డాక్టర్ పి.ముత్తు (రక్తదాత), జి.రమేష్ (సమాజ సేవకులు), ఎస్.మాధవి (సమాజ సేవ కులు)లను అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి కె.మురళీమోహన్‌రాజు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం ఆయుర్వేద వైద్యులు బొనిగి ఆనందయ్య, పేర్నపాటి శ్రీరామరాజు, బిసి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పాలగిరి అల్లూరురాజు, పి.ప్రసన్నాంజనేయులు, ముదిగొండ శ్రీనివాసులు, కె.కృష్ణారెడ్డి, వై.చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామాక్షితాయి సన్నిధిలో పల్లవి గ్రానైట్ అధినేత



**బుచ్చి నవంబర్ 23 ప్రభాతవార్త** పవిత్రపుణ్య క్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితా యిని పల్లవిగ్రానైట్ అండ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ నెల్లూరు కొడవలూరు సుబ్బారెడ్డి అ మ్మవారిని ,స్వామి వా రిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనా యు డు,కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు వారిని సాదరంగా ఆహ్వానించి వారి పేరుతో పూజలు చేయించారు. అనంతరం వారిని శేషవస్త్రంలతో సత్కరించి ప్ర సాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## గడగడపకు కార్యక్రమంలో దూసుకుతున్న మేకపాటి



**ఉదయగిరి నవంబర్ 23 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని పుల్లాయపల్లి గ్రామం పంచాయితీలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా గ్రామ ప్రజలు ఆయనకు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ఏ ఊరికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం సిఎం జగన్ పథకాలు ప్రజలకు ఎంతగా ఉపయోగప డుతు న్నాయో ప్రజల నుండి వచ్చే ఆదరణే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా ప్రతి పక్షాలు కళ్ళు తెరచి వాస్తవాలు తెలుసుకొని విమర్శలు చేస్తే బాగుంటుందని హితవు పలికారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశా లలోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకం కింద పాఠశాలలను ఎంతో చక్కగా తీర్చిదిద్దారని అన్నారు. అదే విధంగా విద్యార్థులకు విద్యార్థులకు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సొసైటి చైర్మన్ మూలే వినయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో గడపగడపకి మన ప్రభుత్వం



**అల్లూరు, నవంబరు 23 ప్రభాతవార్త** అల్లూరులో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం మహ్మదీ య పాళెం, బలిజపాళెంలో బుధవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. నవరత్న పథకాల ద్వారా లబ్ధిపొందిన కుటుంబాల ఇంటికి స్వయంగా ప్రతాప్‌కుమార్‌రెడ్డి వెళ్లి కరపత్రాలు అందజేసి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నయా లేదా అని లబ్దిదారులను అడిగి తెలు సుకున్నారు. అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయడమే జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే వాలంటరీ వ్యవస్థను, సచివాలయాలను రద్దు చేస్తానని అనడం హాస్యాస్పదంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి సామంతుల సురేష్‌రెడ్డి, ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, ఎంఇవో నాగేశ్వ రరావు, వ్యవసాయాధికారి పి.వేణుగోపాలరావు, ఆర్ఐ సుధీర్, మేడా కృష్ణారెడ్డి, పెనుబోలు సుధీర్‌రెడ్డి, కోడూరు సాధక్‌రెడ్డి, ఉస్మాన్ షరీఫ్, మునిరాజా, జాంబి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి



**కావలి, నవంబరు 23 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమ స్యల్ని వెంటనే పరిష్కరించాలని సిఐటియు నేతలు,మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. బుధవారం కావ లి ఆర్డీవో కార్యాలయ ఎవో సూర్యనారాయణసింగ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి యర్రంశెట్టి కృష్ణమోహన్, పి.పెంచల నరసింహం, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు తురక శీనయ్య, బిరదల మహేష్, ఒంగోలు రమేష్, శివకోటయ్య, క్రాం తి,అఖిలేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సమస్యల్ని పరిష్కరించకుండా కావలి మున్సిపల్ కమిషనర్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. ఈ కమిషనర్ వల్ల కార్మికులు ఎంతో నష్టపోతున్నారన్నారు.ఐదు, పది నిమిషాలకే మస్టర్ మూసివేయడంతో కొంతమంది కార్మికులు ఇళ్లకు వెళ్లిపో వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇది దుర్మార్గమైన విషయమని దుయ్యబట్టారు. కార్మికులకు పనిముట్లు, యూనిఫామ్, గ్లౌజులు, చెప్పులు, కొబ్బరినూనెలు, సబ్బులు ఇవ్వాల్సి వుండగా కమిషనర్ పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ స్పెషలాఫీసర్ అయిన ఆర్డీవో వెంటనే కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని డిమాం డ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే త్వరలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరికలు చేశారు.

## వైభవంగా అయ్యప్ప పడి పూజ



**కోవూరు, నవంబరు23 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో హరిహరపుత్ర అయ్యప్ప సమాజం ఆధ్వర్యంలో స్వామివారి పడి పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వారి తనయుడు కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడి దినేష్‌రెడ్డిదంపతులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రదంధలతో పూజలు నిర్వహించారు. బుధవారంరాత్రి ఈ ప్రాంతమంతా అయ్య ప్ప శరణుఘో షతో నిండిపోయింది. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితర ణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులు వ్యవ హరించారు. చుట్టుపక్కల మండలాల నుంచి టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న క్రీడా సంబరాలు విజయవంతం చేయాలి



**కోవూరు, నవంబరు23 ప్రభాతవార్త :** కోవూరులోని బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెల 25వ తేది నిర్వహించనున్న కోవూరు నియోజకవర్గ స్థాయి జగనన్న క్రీడా సంబరాలను పూర్తిస్థాయిలో విజయ వం తం చేసేలా ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయనను కోవూరు మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు కలిసి ఈ పోటీల గురించి చర్చించారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకా రులకు భోజన వసతి కూడా తాము కల్పిస్తామని ఈ సందర్భంగా నిరంజన్‌బాబురెడ్డి వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కూడా మన క్రీడా జట్లు విజయపరంపర కొనసాగి రాష్ట్రస్థాయికి ఎంపిక కా వాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రమేష్‌బాబు, బీవీ రమణయ్య, బుజ్జి, తదితరులు ఉన్నారు.

**జగనన్న క్రీడా సంబరాలు ఈ నెల 25న** కోవూరు నియోజకవర్గ స్థాయి జగనన్న క్రీడా సంబరాలు ఈ నెల 25వ తేది ఉదయం కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో కబడ్డీ, వాలీబాల్ పురుషులు, స్త్రీలకు నిర్వహించడం జరుగు తుందన్నారు. అదేవిధంగా పురుషలకు మాత్రం క్రికెట్ పోటీలు అదే రోజు కోవూరు పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు, కొడవలూరు, విడవలూరు బుచ్చి, ఇందుకూరుపేట మండలాలకు చెందినవారై ఉండాలి. 18 నిండి తప్పక ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు.

## శ్రీసాయి మహావిద్యాలయ విద్యార్థిని అభినందించిన కలెక్టర్



**నెల్లూరు,నవంబరు23 ప్రభాతవార్త-విద్య** నగరం లోని స్థానిక వేదాయపాళెం శ్రీ సాయి మహావి ద్యాలయ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఏ.ప్రజ్వల రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్న సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ కెవిఎన్. చక్రదర్‌బాబు విద్యార్థినిని అబినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకని హైదరాబా ద్‌లో నిర్వహించిన పోటీల్లో నగరానికి చెందిన ప్ర జ్వల పాల్గొని రాష్ట్రస్థాయి అవార్డును అందుకోవ టం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో చి న్నా రి మరిన్ని విజయాలు సాదించాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ నారాయణ మాట్లాడుతు బాలల దినో త్సవం సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ ఆద్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన పోటీల్లో తమ విద్యార్థిని కూచుపూడి విభాగంలో పాల్గొని రాష్ట్రస్థాయి అవార్డును కైవశం చేసుకోవడం జరిగిందన్నారు. ఇది తమకెంతో గర్వకారణమన్నారు. తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చదువుతోపాటూ అన్నీ రంగాల్లో ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరవు




**నెల్లూరు నవంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళ మాన, ప్రాణాలకు రక్షణ లేకుండాపోయిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు తెలుగుమహిళా అధ్య క్షురాలు పనబాక.భూలక్ష్మి మండిపడ్డారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాల యంలో ఆమె విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనబాక మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సభలకి మహిళలు బురఖాలు, నల్లచున్నీలు ధరించి వచ్చిన మహిళలను వాటిని తీసివేసి అనుమతించడం మహిళల మానాలు తీశాడని, మహిళలు సభలకు బురఖాలు, చున్నీలు ధరించి రావడం తప్పాని ప్రశ్నించారు. పోలీసులు బురఖాలు, చున్నీలు తీసి సభలోకి పంపించడమేనా మహిళలను గౌరవిం చడమంటే అని అన్నారు. వైకాపా ఆంధ్రాకి పట్టుకున్న ఒక చీడపురుగు లాంటి ఆమె విమర్శించారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు జగన్ అక్క, చెల్లెమ్మలకు నేను ఉన్నాను అని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్ళను అవమానపరచడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. భారతీయ సంస్కృతిలో మహిళ ఒంటిపై వస్త్రాన్ని తొలగించడం అంటే నేరం కాదాని ప్రశ్నించారు. మహిళలపై అసభ్యకరమైన పదజాలం, పెట్రోల్ బాటిల్స్, చెప్పులు, రాళ్ళ దాడులు చేయడమే కాక నేడు వారు వేసుకునే చున్నీలపై కూడా ఆంక్షలు విధించ డం వైసీపీ పార్టీ ఈ రాష్ట్రానికి పట్టిన ఖర్మన్నారు. ఈ విషయంపై మహిళా హోమ్ మినిస్టర్, మహిళా కమి షన్ స్పందించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వారికి లేదాని ఆమె ప్రశ్నించారు. అదే సీఎం కుటుంబంలోకి వారికి ఇలాగే జరిగితే ఊరుకుంటారని అన్నారు. వైసీపీ పరిపాలన తీరు మార్చుకోకపోతే 2024లో ప్రజలు, మహిళలు తమ ఓటు హక్కుతో ఫ్యాన్ స్విచ్ ఆఫ్ చేస్తారని భూలక్ష్మి హెచ్చరించారు. ఈ సమావేశంలో మహిళా నాయకులు కొమారి.విజయ, కప్పిర.రేవతి, సుశీలమ్మ, మంగమ్మ, కమ్మ.కళ్యాణి, గోడ.పద్మ, బుజ్జమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం సుభిక్షం కొరకే అమావాస్య పూజలు



**కలువాయి నవంబర్ 23 ప్రభాతవార్త** మండలకేంద్రమైన కలువాయి గ్రామ దేవత శ్రీకలువాయమ్మ తల్లి అమ్మవారి సన్నిధి నందు ప్రతి మాసం అమావస్యనాడు గ్రామం సుభిక్షం కొరకు గ్రామంలో సర్వరోగ ,సర్వదోష నివారాణార్ధం ప్రత్యేకంగా అమావాస్యపూజలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వా హకులు తెలిపారు. పూజా కార్యక్రమాలలో భాగంగా బుధవారం అమావస్య సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు,మహాగణపతి,లక్ష్మి, ఆదిత్య నవగ్రహ, మూల మంత్ర హోమాలను నిర్వహించారు. ఈకార్యక్ర మంలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాల అనంతరం పూర్ణాహుతిని హోమంలో వేశారు. అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల సహకారంతో ప్రతి మాసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఉభయకర్తలు,భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించా రు.ఈకార్యక్ర మానికి ఉభయకర్తలుగా సోమిశెట్టి మహేష్, రమాదేవి,మహతి,సుభాష్, కుటుంబసభ్యులు వ్యవహారించారు.

## ఇసుక అక్రమ రవాణాపై ఆందోళన



**విడవలూరు నవంబర్ 23 ప్రభాతవార్త** మండలంలోని ముది వర్తిగ్రామంలో ఇసుక అక్రమరవాణాను ఆపాలని ఆప్రాంత ప్రజ లు,టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకుడు ఇమామ్‌భాషా ఆద్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు.ఈ ఆందోళనలో ఇమామ్ బాషాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా టిడిపి పార్టీ నాయకులు ఎం శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు ముది వర్తి గ్రామానికి పెన్నానదికి మద్యలో రక్షణ కోటగా ఉన్న తాటి చెట్ల దిబ్బను అక్రమరవాణా ద్వారా ఇసుక తవ్వేస్తున్నారని అన్నా రు. ఇలా ఇసుక తవ్వేయడం వల్ల వరదలు వస్తే గ్రామం పూ ర్తిగా మునిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా డిఫారం భూమి రైతులను భయబ్రాంతులకు గురి చేసి ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని ఈభూమి ఏరుపోరంబోకు కాదని దేవిరెడ్డి పట్టాభిరామిరెడ్డి భూమి అని భూ సంస్కరణ చట్టంలో ఆయన పేదలకు వదలి వేశారని వారు తెలిపారు.2005 ప్రభు త్వం పట్టాలు ఇచ్చిందని పేర్కొన్నారు.ఇది సర్‌ప్లస్ ల్యాండ్ కనుక ఇసుకను తరలించడం చట్ట విరుద్దమని వారు తెలిపారు. ఇందుకు వ్యతిరేఖంగా ఇమామ్‌భాషాను తక్షణమే విడిచిపెట్టాలని అక్రమమై నింగ్ ఆపాలని భీపారం పట్టాదారులకు న్యాయం చేయాలని కోరారు.లేని పక్షంలో కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, షరిప్,శ్రీనివాసులురెడ్డి,సత్యంరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల దగా ప్రభుత్వం వైసీపీ




**నెల్లూరు నవంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** ఎన్నికల సమయంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తానని పాదయాత్రలో వరదల వల్ల నష్టపోకుండా చూస్తానని హామీ ఇచ్చిన జగన్ మాట తప్పి నేడు రైతుల దగా ప్రభుత్వంగా వైసీపీ తయారైందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి. సూర్య నారాయణరాజు మండిపడ్డారు. బుధవారం నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్ధత, దాంతోపాటు వర్షాల కారణంగా రాష్ట్రం లోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ధాన్యానికి గిట్టుధర లేనప్పుడు ప్రభుత్వమే కొనుగోలు చేసేలా ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానని చెప్పి జగన్ రైతాంగాన్ని మోసం చేసి అధికారంలోకి వచ్చాడని ఆయన ఆరోపించారు. ఉత్తరాంధ్ర, గోదావరి, కృష్ణా జిల్లాల్లో పంట చేతికొస్తున్న సమయంలో ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేని ధైర్భాగ్యపు ప్రభుత్వమని విమర్శించారు. కేంద్రం మద్ధతు ధర 75కేజీల బస్తా ధాన్యానికి రూ.1530 ఇస్తే రైతులు రూ.1100లకే అమ్ముకునేలా చేసి, రైతులు సుమారు రూ.400 వందలు నష్టపోయే స్థితికి తీసుకొచ్చి రైతులను నిట్టనిలువునా ముంచిన ఘనుడు జగన్ అన్నారు. ఇది ప్రధాన కారణం ప్రభుత్వం చేతకాని పరిపాలన వల్లేనని ఆయన వెల్లడించారు. దీంతో రాష్ట్రంలో పలు జిల్లాలలో రైతులు ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. నెల్లూరు జిల్లాలో గత సీజనులో కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు ఇప్పటికీ చెల్లించకపోవడం దారుణమన్నారు. గతంలో కొనుగోలు అమ్మకాల్లో అవినీతి జరిగింది, అయితే ఈ సీజన్‌లో పారదర్శకంగా ఎక్కడా అవినీతిక తావు లేకుండా రైతులకు నగదును చెల్లి స్తున్నామని చెపుతున్నా రాష్ట్రంలో అమ్మిన ధాన్యానికి 10శాతం కూడా రైతులకు నగదు అందించిన దాఖలా లే లేవన్నారు. కొనుగోలు కేంద్రాలకు ఇచ్చిన డబ్బుతో ఎందుకు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని సూర్య నారాయణ ప్రభుత్వాన్ని ప్రశ్నించాడు. రాష్ట్రంలో వైసీపీ నేతలు, రైస్ మిల్లర్లు కలిసి రైతులను రెండేళ్ళుగా దోచుకుంటున్నారని ఆయన ఆరోపించాడు. కేంద్రం రైతులకు రవాణా చార్జీలు, గోనె సంచులు అందించినా, వాటిని సకాలంలో అందించకుండా వారిని దగా చేసిందన్నారు. కేంద్రం ఎఫ్‌సిఐ ద్వారా కొనుగోలు చేస్తాదని చెప్పినా, జగన్ మేమే కొనుగోలు చేస్తాం మాకే డబ్బులు ఇవ్వమన్నాడన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన గత సీజన్ నగదును వారికి అందించకపోవడం బాధాకరమన్నారు. రైతులను ఆదుకునేందుకు డ్రైన్లను ఆదునీకరిస్తామని చెప్పి, గోదావరి డెల్టా ఆధునీకరణలో ఇప్పటి వరకు ఒక్కపైసా ఖర్చు పెట్టకుండా మూడేళ్ళుగా చెపుతూ, మాటలకే జగన్ పరిమితమయ్యాడని విమర్శించాడు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, 21 రోజులలోపు ఇవ్వాల్సిన నిబంధనలోపు రైతులకు చెల్లింపులు చేయాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కేంద్రం ఎస్సీలకు ఇస్తున్న సబ్‌ప్లాన్ నిధులను జగన్ దారి మళ్ళిస్తున్నాడని, తక్షణమే ఆ నిధులను ఎస్సీలకు అందించి వారి అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. 15వ ఆర్థిక సంఘ నిధులను పంచాయతీలకు ఇస్తే వాటిని దారి మళ్ళిం చారన్నారు. పంచాయతీ నిధులను కూడా జగన్ ప్రభుత్వం మింగేస్తుందని నారాయణరాజు వెల్లడించారు. సర్పంచులు ఇది ఎమిటని ప్రశ్నిస్తే మీ చెక్ పవర్‌ని కూడా రద్దు చేస్తామని ప్రభుత్వం ధౌర్జన్యాలకు, బెది రింపులకు పాల్పడుతోందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గ్రామాలు అభివృద్ధి చెందితేనే ఆలోచనతో నిధులు అందిస్తుంటే ఆ గ్రామ స్వరాజ్యానికే జగన్ తూట్లు పొడుస్తున్నాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వాలం టీర్లకు వేతనాలు కూడా సర్పంచులకి ఇవ్వకపోవడం హేయమైన చర్య అన్నారు. ఇలాగే బెదిరింపులకు పాల్ప డితే రానున్న రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెపుతారని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకా శాలు కల్పించమని బీజేపీ రాష్ట్ర నాయకుడు సోమువీర్రాజు లేఖ రాస్తే దానికి సమాధానం చెప్పలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదులో దాదాపు 2లక్షల దొంగ ఓట్లు నమోదు చేశారని ఆయన ఆరోపించారు. ఓట్ల నమోదులో దొంగ ఓట్లను తొలగించాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాకు.విజయలక్ష్మి, జిల్లా ఇన్‌చార్జ్ రఘురామిరెడ్డి, మారుబోయిన.శ్రీనివాసులుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు యర్రబోలు.రాజేష్, గడ్డం.విజయకుమార్, కుడుముల.గిరికుమార్‌గౌడ్, కాయల.మధు, అశోక్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



**సీతారామాపురం నవంబర్ 23ప్రభాతవార్త** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతారామపురం నందు పాఠ శాల స్థాయిలో బుదవారం సైన్ స ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు సీతారామపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి సుధాకర్ తెలిపారు. ఈ నమోనాలను ఇఒపిఆర్‌డి భార్గవి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతు సైన్స్ ఎగ్జిబిషన్‌ల వల్ల విద్యార్థులలో దాగి వున్న సృజనాత్మకతను వెలికి తీస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ప్రయోగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులను అభినందించారు.అలాగే పాఠశాల వారిని ప్రశంసించారు.సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు , విద్యార్థులు సందర్శిం చారు.ఈ ప్రదర్శన నుండి 5 నమూనాలను మండలస్థాయికి ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు విజయ్‌బాబు, విద్యార్ధనరెడ్డి, లావణ్య,సుభాన్‌భాషా, అన్సర్‌భా షా,జయరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గండిపాళెం ప్రాజక్టును పరిశీలించిన డిఇ



**ఉదయగిరి నవంబర్ 23 ప్రభాత వార్త** జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా ఉదయగిరి మండలం గండి పాళెంలో గల చెంచురామయ్య ప్రాజక్టును ఉదయగిరి డిఇ సాయి శంకర నారాయణ పరిశీలిం చారు. ఈ సందర్భంగా క్రస్టుగేట్లు పని తీరు ,లీకేజి, పలు అంశాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.4, 5,6 ఎడుమ కాలువ డిస్ట్రిబ్యూటరీ చానల్స్ నుండి వెళ్లే నీటి పారుదల ఆయకట్టు రైతులకు సక్రంగా అందుతుందా లేదా అని రైతుల్ని అడిగి వివరాలు స్వీకరించారు.ప్రాజక్టు సిబ్బంది బాషా,కుమార్‌రాజా, పాల్గొన్నారు.

